TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

తెలుగు దినపత్రిక

ADAAB CYBERABAD DAILY NEWS PAPER

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

PUBLISHED FROM : HYDERABAD-MEDCHEL MALKAJGIRI-RANGAREDDY

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 89 | మంగళవారం, అక్టోబర్ 13, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 89 | 13-10-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

## రాహుల్‌గాంధీ చేపట్టిన జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే

# దేశాన్ని కాపాడబోతుంది

- వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే అంచనాతో వ్యతిరేకుల ఓట్లను బీజేపీ తొలగించే కుట్రలు చేస్తోందని రేవంత్ విమర్శించారు.
- సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



**హైదరాబాద్ :** అధికారాన్ని పదిలం చేసుకొనేందుకు ఈడీ, ఐటీ అనేక అస్త్రాలు ప్రయోగించిన బీజేపీ, ఇప్పుడు ఎస్?ఐఆర్ అనే ఆయుధాన్ని ప్రయోగించిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే అంచనాతో వ్యతిరేకుల ఓట్లను బీజేపీ తొలగించే కుట్రలు చేస్తోందని విమర్శించారు. సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన ధర్నా కోసం దిల్లీ చేరుకున్న రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించేందుకు ఎస్ఐఆర్ తీసుకువస్తే, ఇప్పుడు ఓట్లను దూరం చేసేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నారని ఆరోపించారు.ఆనాడు సైమన్ గో బ్యాక్ ఉద్యమం దేశవ్యాప్తంగా ఉద్ధృతంగా సాగిందన్న రేవంత్ రెడ్డి అంబేడ్కర్ ప్రపంచమంతా తిరిగి ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేశారని గుర్తు చేశారు. ఎంతో అధ్యయనం చేసి ఓటుహక్కును మన రాజ్యాం గంలో చేర్చారని, పాలకుడు రాచరికం, వంశ పారంపర్యంగా కాకుండా ప్రజలు ఎన్నుకునే పద్ధతి తీసుకువచ్చారని కొనియాడారు. 1950లో తొలిసారి ఎస్ఐఆర్ పద్ధతిని అమ లు చేశారని పేర్కొన్నారు.బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్‌ను టాస్క్ ఇచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా బీజేపీని వ్యతిరేకించేదని, యువత, నిరుద్యోగులు, పేదలు, ఇప్పుడు యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌లో తప్పులు జరగుతున్నాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారని, జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు బయటపడిందని విమర్శించారు. అలాంటి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించేందుకు ప్రధాని మోదీకి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు.

## సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు

# తీసుకుంటుంది



**ఢిల్లీ, అక్టోబరు 12 :** సర్(ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ఎన్నికల సంఘంపై విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపుతో ఢిల్లీలో నిరసనకు దిగారు. సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్' ఉపయోగించుకొని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని.. అర్హులైన ఓటర్లను తొలగించిందని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోందని ఫైర్ అయ్యారు. ఇండి యా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతన్న ధర్నాలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బా బు మాట్లాడారు. సర్‌ను రద్దు చేయాలని ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పిలుపునిచ్చారని వ్యాఖ్యానిం చారు. సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుం దని ఆగ్రహించారు. ఎన్నికల కార్యాలయం పక్ష పాతం చూపిస్తోందని మండిపడ్డారు. తెలియజేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## ఈ కార్ రేసింగ్ కేసులో

# నా పేరు తొలగించండి

**విచారణను కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది.**



**హైదరాబాద్:**ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణలో నిధుల మళ్లింపు, అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌లో తనను ఏ-1 నిందితుడిగా పేర్కొనడాన్ని కేటీఆర్ సవాల్ చేశారు.ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదని తన పేరును ఈ జాబితాలో చేర్చారంటూ కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిందితుల జాబితా నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని కోర్టును కోరారు. కేటీఆర్ తరపున దాఖలైన ఈ డిశ్చార్జ్ పిటిషన్‌ను పరిశీలించిన నాంపల్లి ఏసీబీ కోర్టు, దీనిపై సమగ్ర కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ అధికారులను ఆదేశించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి తదుపరి విచారణను ఈ నెల 30కి కోర్టు వాయిదా వేసింది.

## బొల్లారం చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు.

**హైదరాబాద్, అక్టోబర్ 12:** భాగ్యనగరం బొల్లారం పరిధిలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఐదేళ్ల చిన్నారి కిడ్నాప్, హత్య కేసును మల్కాజ్‌గిరి పోలీసులు ఛేదించారు. గేటెడ్ కమ్యూనిటీలో పనిచేసే ఓ సెక్యూరిటీ గార్డే ఈ హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియా సమావేశంలో వెల్లడించారు. 'బొల్లారం పరిధిలోని సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్ ఐదేళ్ల కుమార్తె ఆరేలియా.. అక్టోబర్ 10న సాయంత్రం వేళ కిడ్నాప్‌కు గురైంది. అదే రోజు రాత్రి 7:45 గంటల సమయంలో రూ.20 లక్షలు డిమాండ్ చేస్తూ కిడ్నాపర్.. చిన్నారి తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. ఈ మేరకు చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా.. మల్కాజ్‌గిరి, ఎస్ఓటీ, క్రైమ్స్, స్పెషల్ బ్రాంచ్‌లతో కూడిన పది ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం. అయినా ఫలితం లేకపోయింది. సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేశాం. 4 గంటల్లో 130 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాం. ఎక్కడా చిన్నారి ఆచూకీ కనిపించకపోవడంతో.. గేటెడ్ కమ్యూనిటీ అంతా గాలించగా సెల్లార్‌లోని నీటితొట్టెలోచిన్నారిమృతదేహంకనిపించింది. వచ్చి సెక్యూరిటీ గార్డులను విచారణ చేయగా.. అసలు నిజం బయటపడింది.

## ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన..

# చార్జీల తగ్గింపుకు కసరత్తు

- ఆర్టీసీ-మెట్రో పాస్ చార్జీలపై సమీక్ష
- త్వరలో కొత్త ధరలు ప్రకటిస్తామన్న మంత్రి పొన్నం
- ధరలు భారంగా ఉన్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు




**హైదరాబాద్:**హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్‌కు రూ. 400 (మెట్రోకు రూ. 300, ఆర్టీసీకి రూ. 100), నెలవారీ పాస్‌కు రూ. 8,500 (మెట్రోకు రూ. 7,000, ఆర్టీసీకి రూ. 1,500) చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ ధరల నిర్ణయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన సూచన మేరకు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చార్జీలను పునఃపరిశీలించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడమేనని, ప్రజలపై అదనపు భారం మోపడం తమ లక్ష్యం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రయాణికుల అవ సరాలు, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఉన్న తాధికారులతో సమావేశమై అందరికీ అందుబాటులో ఉండేలా ధరలపై సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణికులకు మేలు చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించామని మంత్రి తెలిపారు. ఛార్జీలపై సమీక్ష జరిపేందుకు సర్కార్ నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్ ధర రూ.400 కాగా.. అయితే సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఛార్జీలపై పునఃసమీక్ష చేయనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల అభిప్రా యాలు, వాస్తవ పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజలపై అదనపు ఛార్జీల భారం మోపడం ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. ఆర్టీసీ-మెట్రో సేవలను మరింత విస్తృతంగా వినియోగిం చుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే కామన్ పాస్ ధరలపై తుది నిర్ణయం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తిరుపతిలో రూ.3,222 కోట్ల

## పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం



**అమరావతి, అక్టోబర్ 12:** తిరుపతి అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. (సోమవారం) అమరావతి సచివాలయం నుంచి వర్చువల్‌గా పనులకు శంకుస్థాపన చేశారు. భక్తులకు సమాచారం అందించేలా వెంకటాద్రి యాప్‌ను ముఖ్యమంత్రి ఆవి ష్కరించారు. శ్రీవారి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా రూ.2750 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ రెండేళ్లో పూర్తి చేయాలని.. ప్రారంభోత్సవాన్ని నిర్ణయించుకుని పని మొదలు పెట్టాలని ఈ సందర్భంగా అధికారులను చంద్రబాబు ఆదేశించారు. డబ్బుల కోసం కాకుండా దేవుడి కోసం పని చేసే ఏజెన్సీలను అవకాశం ఇవ్వాలని సూచించారు. తిరుమలలోని వాతావరణం ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్‌లో కూడా ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు. తిరుపతిలో పవిత్రమైన వాతావరణం లేకపోతే మంచిది కాదని.. తిరుపతికి వస్తే ప్రతి ఒక్కరికీ స్వర్గం అంటే ఇట్లుంటుంది అనే అనుభూతి కలిగేలా చేయాలన్నారు. ఇలా చేస్తే మనకూ పుణ్యం వస్తుందని చెప్పారు. తిరుపతి నుంచి రేణిగుంట వరకు విద్య, వైద్యం, పరిశ్రమలతో క్లీన్, గ్రీన్ సిటీగా అద్భుతమైన దివ్యక్షేత్రంగా రూపొందించాలని సూచించారు. టీటీడీ ఉద్యోగులు ఆత్మ గౌరవంతో ఉండేలా హౌస్ సైట్ ఏర్పాట్లు ఉండాలని.. మోడరన్ టౌన్ షిప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దేవుని మీద భక్తిని పెంచడానికి, సేవ గుణాన్ని, గోశాలలను ఒక సెంటర్‌గా తయారు చేసి గోవులకు సేవ చేసేలా అభివృద్ధి చేయాలన్నారు.

## బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ కోట్లమంది

# ప్రజలపై లేదు



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లనే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కోతల పరిస్థితి ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమవర్శించారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కంటే ముఖ్యమైన అంశం ప్రభుత్వానికి ఏం ఉంటుందని ప్రశ్నించారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తు చేస్తామని 29 టీఎంసీలు ఖాళీ చేశా రని, సింగూరు ప్రాజెక్టు నీళ్లు ఖాళీ చేసి మర మ్మత్తు చేయకుండా వదిలిపెట్టారని మీడియా సమావేశంలో హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? జూరాల గేట్లు ఎత్తిన రైతులపై కేసులు పెట్టి జైళ్లో వేస్తున్నారని హరీశ్?రావు తెలిపారు. తాగునీటిని బీరు కంపెనీలకు ఇస్తున్న మిమ్మల్ని ఏం చేయాలని నిలదీశారు. రైతుబీమా అందక 3 వేల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. రైతు సమస్యలపై మీటింగ్ అన్నారని, రేవంత్ రెడ్డి దిల్లీ వెళ్లారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని ప్రశ్నించారు. కృష్ణా జలాలు ఏ హక్కు లేని పెన్నా బేసిన్‌కు వెళ్తున్నాయని వెల్లడించారు."లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రావొద్దని ఆబ్కారీ మంత్రి చెబుతున్నారు. రక్షణశాఖ కంపెనీలు, ఐఐటీకి తాగునీరు ఇవ్వలేమని చెబుతున్నారు?. తాగునీటి కొరత విషయంలో ప్రభుత్వానికి కార్యాచరణే లేదు. హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు తాగునీరు ఎలా?. కోట్లమందికి తాగునీరిచ్చే సింగూరు ప్రాజెక్టు పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు?. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 3 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కేవలం 3 టీఎంసీలే ఉన్నా బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తున్నారు.

## రోడ్లపై కాదు.. ఆధారాలతో

# ఈసీ వద్దకు వెళ్లండి



**హైదరాబాద్:** ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ఆందోళనల వల్ల రాజధాని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిపక్ష నేతలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడి యాతో మాట్లాడిన ఈటల... ప్రతి పక్షాల తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేసే వారు, అందుకు సంబంధించిన ఆధారాలతో ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని ఈటల సూచించారు. "ఎన్ని కల సంఘం నుంచి అపాయింట్‌మెంట్ తీసు కుని, మీ వద్ద ఉన్న ఆధారాలను సమర్పి ంచండి. అంతేగానీ, ఇలా రోడ్లెక్కి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు" అని ఆయన అన్నారు. గతంలో బీహార్‌లో 'ఓట్ల దొంగతనం' జరిగిందని ఇలాగే ఆరోపించారని, కానీ దాని ఫలితం ఏమైందో గుర్తుచేసుకోవాలని అన్నారు. బీహార్ ఎన్నికల నుంచి ఇండియా కూటమి గుణపాఠం నేర్చుకోవాలని ఈటల హితవు పలికారు.ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోరాడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి సుప్రీంకోర్టుకు పాదయాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు, కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేశారు.

# శివరాం నగర్‌లో వైభవంగా అమ్మవారి ప్రత్యేక పూజలు

**దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొనాలి**
**వికారాబాద్ మునిసిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్ పిలుపు**





**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ పట్టణంలోని 31వ వార్డు శివరాం నగర్ కాలనీలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డుకు ఎదురుగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్థానిక కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని భక్తులందరూ అమ్మవారి పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్ పిలుపునిచ్చారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలనుకునే భక్తులు ఒకరోజు ముందుగా సమాచారం అందిస్తే, వారికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. భక్తులందరూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పరిగి బీఆర్ఎస్ నాయకులు.



**ఆదాబ్ సైబరాబాద్. పరిగి.** పరిగి పట్టణంలోని పదో వార్డుకు చెందిన గుంజరి రమేష్ మృతి చెందడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పదో వార్డు కౌన్సిలర్ జాక్ రవికుమార్, కౌన్సిలర్ శివన్నోళ్ల భాస్కర్, ఎదురే కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# కులకచర్ల పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడి పి. గోపాల్ విరాళం.



**ఆదాబ్ సైబరాబాద్. పరిగి.** పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పి. గోపాల్ తన వంతు సహాయంగా రూ.11,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ కర్రె భరత్ కుమార్, ఆలయ కమిటీ కన్వీనర్ తుప్పలి అశోక్ కుమార్, బైండ్ల బాలకృష్ణ రావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, నాగని ఎల్లయ్య, రాంచంద్రయ్య, నాగని ఆంజనేయులు, వద్దే రాములు, కొనిగల్ల శ్రీను, నాగని వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**మృతుడి భార్య గొల్ల కాశమ్మ దోమ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.**



**ఆదాబ్ సైబరాబాద్. పరిగి** వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి గొల్ల కృష్ణయ్య (32) మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడంగల్ మండలం గుండ్లకుంట గ్రామానికి చెందిన గొల్ల కృష్ణయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన అక్క ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కొత్తపల్లి గ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో ఇంటి మేడపై నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు సమాచారం.మృతుడి భార్య గొల్ల కాశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దోమ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# తిమ్మాయిపల్లిలో భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు.

**చీమ అనిత-శ్రీనివాస్ ప్రత్యేక పూజలు.**



**ఆదాబ్ సైబరాబాద్. పరిగి.**వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు చీమే అనిత--శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు సమర్పించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో భక్తి సందడి నెలకొనగా, భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో పూజారి శేషాద్రి, గ్రామ సర్పంచ్ రమేష్ కుమార్, చీమే శ్రీనివాస్, ఈడిగి రమేష్ గౌడ్, మొగులయ్య, యాదగిరి, వినోద్, నవ్యశ్రీ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి**
**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**
**కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేత**




ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని కోరుతున్నాం. కరువు బాధిత రైతులు, గ్రామీణ పేదలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం (ఏఐకేఎస్) తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.
ధన్యవాదాలతో,
తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం (ఏఐకేఎస్)
జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా :** వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేసి, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, పశుగ్రాస సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

వర్షాభావంతో రైతులకు తీవ్ర నష్టం

ఈ సందర్భంగా గంటి సురేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కరువు తీవ్రతను సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎకరాకు రూ.50 వేల వరకు పరిహారం ఇవ్వాలి

కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంటల వారీగా పరిహారం అందించాలని గంటి సురేష్ కుమార్ కోరారు. వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50 వేలు, కూరగాయలు,ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రబీ సాగు సాధ్యంకాని ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

సాగు, తాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారం

గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం అందించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి ఆరుతడి పంటల సాగుకు అవకాశాలు కల్పించాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిపై సమీక్ష నిర్వహించి, ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

కౌలు రైతులకు కూడా పరిహారం అందించాలి

కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కూడా పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులకు అండగా నిలవాలని, ఉపాధి హామీ పనులను విస్తరించి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామస్థాయి నుంచి కరువు ఉపశమన చర్యలు చేపట్టాలి

గ్రామాలవారీగా పంట నష్టం, తాగునీటి ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలని గంటి సురేష్ కుమార్ కోరారు. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగునీటి లభ్యతపై సమగ్ర వివరాలను వెల్లడించాలని సూచించారు. కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని కోరారు. జిల్లాలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని, జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించి, వారు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ, సుంకరి రాములు, చాకలి రవి, బాబు, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ పీఠంపై బొల్లారం వెంకట్ రెడ్డి - ఘనంగా బాధ్యతల స్వీకరణ

**వైస్ చైర్మన్ గా పార్శి బాలకృష్ణ - 13 మంది డైరెక్టర్లతో నూతన పాలకవర్గం ప్రమాణ శ్రీకారం..**
**జీవో ఎంఎస్ నెం. 68 ప్రకారం నియామకం - సహకార శాఖ కార్యదర్శి ఉత్తర్వులు**



**ఆదాబ్ సైబరాబాద్,శంకర్ పల్లి:-** శంకర్ పల్లి మండల వ్యవసాయ రంగంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. శంకర్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఏ.సి.ఎస్) నూతన చైర్మన్ గా బొల్లారం వెంకట్ రెడ్డి సోమవారం ఘనంగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎం.ఎస్. నం. 68 ప్రకారం ఆయన నియామకం జరిగింది.శంకర్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సహకార శాఖ అధికారులు, రైతులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.శంకర్ పల్లి మండలంలో సీనియర్ రైతు నాయకుడిగా, అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకుడిగా బొల్లారం వెంకట్ రెడ్డి గారికి మంచి పేరు ఉంది. రైతుల సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహనతోనే ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతలకు ఎంపిక చేసింది.

13 మంది డైరెక్టర్ల బలమైన కమిటీ:

ఈ కమిటీలో మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో మహిళలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన నాయకులకు ప్రాతినిధ్యం కల్పించారు. 1. పార్శి బాలకృష్ణ (వైస్ చైర్మన్)2. కర్నగారి మాణిక్య రెడ్డి3. మామిడిపల్లి జనార్ధన్ రెడ్డి,4. బుచ్చనోళ్ల ఇంద్రమ్మ5. కొలన్ శ్రీనివాస్ రెడ్డి6. గుండ్ర లచ్చి రెడ్డి7. వడ్డె మల్లికార్జున్8. గుంతల ప్రశాంత్ రెడ్డి 9. బూరిగల్ల సమయ్య10. పాత్లోత్ శంకర్11. వొగ్గు చంద్రకళ12. కొంగల శ్రీధర్ మరియు చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి గారితో కలిపి మొత్తం 13 మంది,బాధ్యతలు స్వీకరించారు. స్వీకరణ అనంతరం చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...

"నాపై నమ్మకం ఉంచి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గా నియమించిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య,స్థానిక నాయకులకు నా కృతజ్ఞతలు.శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ అంటేనే వేలాది మంది రైతుల నమ్మకం. ఆ నమ్మకాన్ని వమ్ము చేయను. రైతులకు పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో, అవినీతి లేకుండా అందేలా చూస్తా. పి.ఏ.సి.ఎస్ ని లాభాల బాటలో నడిపి, రైతులకు అండగా ఉంటా. ప్రతి రైతు సమస్యను నా సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తా" అని హామీ ఇచ్చారు.అనంతరం నూతన పాలకవర్గాన్ని శంకర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాల రైతులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**కుత్బుల్లాపూర్ చౌరస్తాను ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలని ప్రణాళిక**
**రోడ్ల విస్తరణ, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని**
**అధికారులకు సూచించిన కెపి వివేకానంద**





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ చౌరస్తాను ట్రాఫిక్ రహిత జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల విస్తరణ, పారిశుద్ధ్య నిర్వహణ, భూగర్భ డ్రైనేజీ సమస్యలపై ఆయన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జంక్షన్‌ను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

కొత్తగా ఏర్పాటైన సీఎంసీ కార్పొరేషన్‌లో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని పేర్కొన్నారు. కొంపల్లి, నిజాంపేట్, దుండిగల్ సర్కిళ్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంతో పాటు అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఉప కమిషనర్ శంకర్ సింగ్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

# నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటారా?

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే లోకాయుక్తను ఆశ్రయిస్తాం: ఆకుల సతీష్**




OFFICE OF THE DUNDIGAL CIRCLE-59,
QUTHBULLAPUR ZONE, CMC.
ACTION TAKEN REPORT
From,
The Deputy Commissioner,
Dundigal Circle-59,
Quthbullapur Zone, CMC
To
The Zonal Commissioner,
Quthbullapur Zone,
Cyberabad Municipal Corporation
Respected Sir/Madam,
Lr No.25/Prajavani/TP/DC-59/QZ/CMC/2026, Dt. 07-05-2026
Sub: CMC- Dundigal Circle-59 – Town Planing Section - Reply to Prajavani Complaint Regarding alleged illegal construction at Survey No. 170/3, 170/4 & 170/5, GLS Colony, Mallampet Village- Req – Reg.
Ref: Prajavani Complaint of Sri. Akula Sathish, No. A/12/TPS/HO/CMC/2026, Dated: 04-05-2026
With reference to the subject cited above, it is submitted that a complaint was received through Prajavani regarding alleged illegal construction of eight villas at Survey No.170/3, 170/4, and 170/5 situated at GLS Colony, Mallampet Village, Dundigal-Gandimaisamma Mandal.
In this regard, the building permission records pertaining to the said location were verified, and individual Show Cause Notices have been issued to the concerned owners/applicants. The details of the building permissions and Show Cause Notices are as follows:
1. Sri M. Venkaiah – Permit No: 0406/DUND/IABP/2025 – Issued on: 03/12/2025 and Issued Show Cause Notice No.122/TPS/DUND/C-59/CMC/2026, Dt:05-05-2026
2. Sri Mandugula Neelam Reddy & Sri Kolan Jagajeevan Reddy – Permit No: 0398/DUND/IABP/2025 – Issued on: 03/12/2025 and Issued Show Cause Notice No.124/TPS/DUND/C-59/CMC/2026, Dt:05-05-2026

**ఆదాబ్ సైబరాబాద్, మల్లంపేట:** జిఎల్ఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై జారీ చేసిన షోకాజ్ నోటీసుల మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు దుండిగల్ సర్కిల్--59 డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు.మల్లంపేట +రూ కాలనీలోని సర్వే నంబర్లు 170/1, 170/3, 170/4, 170/5లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొంటూ అధికారులు 05-05-2026న ఎనిమిది షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై 12-05-2026న నిర్వహించాల్సిన విచారణకు సంబంధించి ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని ఫిర్యాదులో కోరారు.నోటీసులు జారీ చేయడానికే పరిమితం కాకుండా, అక్రమ నిర్మాణాలను నిలిపివేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు.అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో, సంబంధిత ఆధారాలతో తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయిస్తామని ఆకుల సతీష్, అమలేశ్వరి, కృష్ణారెడ్డి, అంకం సతీష్ హెచ్చరించారు.

# ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్పీ స్నేహ మెహ్రా

**ప్రజావాణిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న జిల్లా ఎస్పీ**



**ఆదాబ్ సైబరాబాద్, డెస్క్ :** వికారాబాద్ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేసేలా అవకాశం కల్పిస్తూ, ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చర్యలపై దృష్టి సారించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పోలీస్ శాఖ తరపున సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, చట్టపరిధిలో తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను సంప్రదించాలని, ప్రజల భద్రత, సంక్షేమానికి వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పరిగి బీఆర్ఎస్ నాయకులు.





**ఆదాబ్ సైబరాబాద్. పరిగి.** కాళ్లాపూర్ గ్రామానికి చెందిన కురువ బాలమ్మ, సోమగారి చుక్కయ్య మృతి చెందడంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు శివన్నోళ్ల భాస్కర్, జాక్ రవికుమార్ తదితర బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం కల్పించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు





**అదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** ఫైరింగ్ రేంజ్ ఆనంద్ నగర్ కాలనీలో జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సందీప్, దేవేందర్, గొడుగు వేణు, శైలేష్ యాదవ్, రాజు, ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, దొంతిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు మరణాలపై ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేయాలి

**ఎఫ్ఐఆర్ నమోదు చేశాకే అంత్యక్రియలు జరపాలి**



**అదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల్లో అనారోగ్య మరణాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించింది. రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా మూసివేసి, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరింది. డంపింగ్ యార్డు విషవాయువులు, దుర్వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సమస్య పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని జేఏసీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సదానందం, పి.శివబాబు, వై.మల్లేష్, వి.ప్రవీణ్, గడిపే సునీత, సురేందర్, జయసుధ, బద్రగామి ఆంజనేయులు, రాజానర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు

**లింగాల గ్రామపంచాయతీకి 50 లక్షల రూపాయలు**
**10 సీసీ రోడ్లు మంజూరు**
**నూతనంగా మంజూరైనా 10 సీసీ రోడ్లు పనులు ప్రారంభించిన తాడ్వాయి మండలం అధ్యక్షులు మంకిడి నర్సింహా స్వామి మరియు సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ .**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు,**ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోమంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు మంకిడి నర్సింహా స్వామి ఆధ్వర్యంలో లింగాల గ్రామ పంచాయతీకి 50 లక్షలు రూపాయల 10 సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది లింగాల, బోటి లింగాల, కొడిశల గ్రామ పంచాయతి పక్షాన మంత్రివర్యులు సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ రవీందర్ ఈకార్యక్రమంలో తాడ్వాయి మండలం అధ్యక్షులు మంకిడి నర్సింహా స్వామి,లింగాల సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోళ్ల తిరుపతి, ౹ు సెల్ అధ్యక్షులు మంకిడి ప్రశాంత్, ఎస్ సెల్ ఉపాధ్యక్షులు చెన్నూరి సతీష్, మాజీ సర్పంచ్ ఊకె మౌనిక, మాజీ ఎంపీటీసీ ఊకె రాజు, వార్డ్ మెంబెర్ చాపల సురేష్, ఊకె కృష్ణ, చెన్నూరి నర్సయ్య, దీూవీ నాగేశ్వరరావు ITDA AE రాము , గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాయి లక్ష్మీ లేఔట్ పార్కు స్థలంపై విచారణ జరపాలి

**నిర్మాణ పనులు నిలిపివేయాలి.. జేఏసీ డిమాండ్**








**ఆదాబ్ సైబరాబాద్, ప్రగతినగర్:** సాయి లక్ష్మీ లేఔట్‌లో ప్రజా పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించాలని, అక్కడ జరుగుతున్న పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేసి, స్థల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.
లేఔట్ రికార్డుల ప్రకారం సుమారు 1,802.90 చదరపు మీటర్ల స్థలాన్ని ప్రజల అవసరాల కోసం పార్కు లేదా ఓపెన్ స్పేస్‌గా కేటాయించినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన ఎల్ఆర్.నెం. +1/825/గ్రా/రాదీజ/2021, తేదీ 09-03-2021 లేఖలోనూ సంబంధిత స్థలం లేఔట్‌లో పార్కుగా చూపించినట్లు, మున్సిపల్ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు రికార్డులు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హెచ్ఎండీఏ 06-04-2021న సంబంధిత అధికారులను కోరినట్లు వివరించారు.
అయితే, పార్కు స్థలంగా చూపించే లేఔట్‌తోపాటు, అదే స్థలాన్ని భిన్నంగా చూపించే మరో లేఔట్ కూడా ఉన్నట్లు సమాచారం ఉందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అసలు లేఔట్ ఏది? స్థల హక్కులు ఎవరికి ఉన్నాయి? నిర్మాణాలకు అనుమతులు చట్టబద్ధంగా మంజూరయ్యాయా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
ప్రస్తుతం సదరు స్థలంలో జేసీబీలతో తవ్వకాలు, ఇతర నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు స్థల స్వరూపాన్ని మార్చే పనులన్నింటినీ నిలిపివేయాలని కోరారు. అసలు లేఔట్, రెవెన్యూ, మున్సిపల్ రికార్డులు, హెచ్ఎండీఏ అనుమతి ఫైలు, స్థల పరిశీలన నివేదికలు, సంబంధిత కోర్టు లేదా అధికారిక ఉత్తర్వులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే దసరా పండుగ అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజలతో కలిసి భారీ నిరసన చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి, బిక్షపతి, రవి నాయక్, గోపాల్ నాయక్, మాధవరావు, హనుమయ్య, అంకం సతీష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) ఖమ్మం జిల్లా ముఖ్య సమావేశము








**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :** ట్రైబల్ జాయింట్ యాక్షన్ కమిటీ టీజేఏసి ఖమ్మం జిల్లా ముఖ్య సమావేశము, సోమవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫైనాన్స్ సెక్రటరీ జనరల్ భూక్యా శోభన్ నాయక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ, టీజేఏసీ ముఖ్యంగా గిరిజన ఉద్యోగుల ఐక్యత గిరిజన చట్టాల అమలు మరియు గిరిజన ఉద్యోగుల ప్రత్యేక రాయితీల సాధనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటిస్తూ, అన్ని గిరిజన ఉద్యోగ సంఘాలను మరియు వివిధ సంఘాలలో ఉన్న గిరిజన సంఘ నాయకులను కలిసి వారితో చర్చించి వారి మద్దతును కూడా తీసుకొని రాష్ట్రంలో తృతీయ ప్రత్యామ్నాయ శక్తిగా టీ.జె.ఏ.సి ని తీర్చిదిద్దుతామని తెలియజేసారు. అదే విధంగా అన్ని జిల్లాల టీజేఏసీ కమిటీల నిర్మాణం పూర్తయిన వెంటనే రాష్ట్రస్థాయిలో టీజేఏసీ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తూ, ఈ సదస్సుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారి దృష్టికి గిరిజన ఉద్యోగుల మరియు ప్రజల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కొరకు ప్రయత్నిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోతు వీరు నాయక్, భుక్యా లచ్చు నాయక్, భూక్య మంగ్య నాయక్, మరియు జిల్లా నాయకులు నునావత్ శంకర్ నాయక్ బి.రాంబాబు నాయక్, జర్పుల వీరన్న నాయక్, శ్యామ్ నాయక్, లూనావత్ కృష్ణ నాయక్, భూక్యా దేవ్లా నాయక్, భూక్యా కిషన్ నాయక్, గిరిజన సంఘా రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వారికి రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఖమ్మం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**వైభవంగా జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ప్రమాణ స్వీకారం.**





**ఆదాబ్ సైబరాబాద్,ఖమ్మం :**తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్‌కు బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని రాజ్యసభ ఎంపీ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో ఈ నిధులు కేటాయిస్తే మున్నూరు కాపు యువత, మహిళ, నిరుపేద రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు.సోమవారం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ భవనంలో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎం.పీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపు సంఘంలో తాను మొదటి నుండి ఎన్నికలకు దూరమని.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా మన ఐక్యతను నిరూపించుకోవాలనే ఆలోచనతో పనిచేస్తానని అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల్లోని మున్నూరు కాపు సంఘం నాయకుల సమక్షంలో పార్టీలకు అతీతంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్నూరు కాపు కులంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీసీలలో మున్నూరు కాపుల జనాభా అత్యధికమని గతంలో వి హనుమంతరావు, డి. శ్రీనివాస్, కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య లాంటివారు సీఎం పదవి పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా చివరి నిమిషంలో చేజారిందని అన్నారు. మున్నూరు కాపులు అన్ని పార్టీలలో ఉండాలని కానీ సరైన సమయంలో ఐక్యత చూపాలని అన్నారు. ఇప్పటివరకు తాను మనం కులానికి చాలా తక్కువగా చేశామని ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు. మొదట ఇంట గెలిచి రచ్చ గెలవాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మనం ఎదిగే క్రమంలో స్థానికంగా ఉన్న కులంలో మంచి పేరు సంపాదించి సేవ చేయాలన్నారు. 56 శాతం ఉన్న బీసీలను కలుపుకొని వెళ్ళినప్పుడు రాజ్యాధికారం దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా రాష్ట్ర మంత్రివర్గంలో మొదటిసారి మున్నూరు కాపులకు స్థానం దక్కకపోవడం బాధాకరమన్నారు. ఖమ్మంలో మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ అభివృద్ధికి, సంఘం మాజీ అధ్యక్షులు మేకల సంగయ్య విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. హైదరాబాదులో వివిధ గ్రూప్ లు, సంఘాలుగా ఉన్న సంఘాన్ని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించడంతో ప్రభుత్వం కోట్లది రూపాయల ఐదు ఎకరాల భూమి ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు రూ. 150 కోట్ల నిధులతో భవన నిర్మాణానికి పునాదులు పడ్డాయి అన్నారు. ముఖ్యంగా జనాభాలో సగం బాగా ఉన్న మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని రాజకీయాలలో రాణించాలన్నారు. యువత వ్యాపారంలో రాణిస్తూ ఐక్యంగా ఉంటూ కుల సేవ చేయాలన్నారు యువత తలుచుకుంటే సాధించలేనిది లేదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న రంగాల వైపు ముందుకు పోవాలన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొదిల రవి కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేంద్రం, నాయకులు మడూరు పూర్ణ, మెంతుల శ్రీశైలం, తోట రామారావు, తోట రమేష్, పగడాల మంజుల, తోట సుజలా రాణి, హారిక నాయుడు, పారా ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్, మిర్యాల రామకృష్ణ, లక్కినేని రఘు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ, కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో తహసీల్దార్, సర్వేయర్

**రూ.20 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం**



**ఆదాబ్ సైబరాబాద్, అబ్దుల్లాపూర్మెట్ :** లేఅవుట్ సర్వే నివేదిక జారీ చేసేందుకు రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ తహసీల్దార్, మండల సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఏసీబీ వెల్లడించింది.మండల సర్వేయర్ బటుక శ్రీనివాసులు, తహసీల్దార్ బి. సుదర్శన్‌రెడ్డి ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం లేఅవుట్‌కు సంబంధించి సర్వే నిర్వహించి, సంయుక్త తనిఖీ నివేదిక జారీ చేసేందుకు తొలుత రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ ప్రెస్‌నోట్‌లో పేర్కొంది. అనంతరం ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు తగ్గించినట్లు తెలిపింది.తహసీల్దార్ సూచనల మేరకు మండల సర్వేయర్ లంచం సొమ్ము స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు వెల్లడించింది. సర్వేయర్ వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన రెండు చేతుల వేళ్లకు నిర్వహించిన రసాయన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చినట్లు తెలిపారు.ఇద్దరు అధికారులు తమ విధులను దురుద్దేశంతో, నిజాయితీకి విరుద్ధంగా నిర్వహించినట్లు ఏసీబీ ఆరోపించింది. వారిని అరెస్టు చేసి, హైదరాబాద్ నాంపల్లిలోని ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా వెల్లడించలేదు.
లంచం అడిగితే ఫోన్ చేయండి ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106తో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు

# ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం

**శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి.**
**ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలి.**
**ఖమ్మంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ, శంకుస్థాపన.**
**ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ప్రధాన కారణం.**
**టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు.**









ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం శుభసూచకమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శ్రీవారి భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమంలో ఎం.పీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ కొత్తగూడెం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, తదితరులు పాల్గొన్నారు. శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ, రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభప్రదమని అన్నారు. దేశంలో ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా రైతులు, కుమ్మరులు సహా అన్ని వర్గాల ప్రజలు ముందుగా భగవంతుడిని స్మరించుకుని తమ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. భగవంతుడిని స్మరించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు టెలివిజన్ మాధ్యమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసేందుకు నేడు తొలి అడుగు పడిందని అన్నారు. ఆశ్వయుజ మాసం సోమవారం నాడు ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పమని పేర్కొన్నారు. స్వామివారు ఖమ్మం నగరాన్ని పవిత్రం చేసేందుకు స్వయంగా ఇక్కడకు వస్తున్నారని, ప్రజలందరికీ ఆశీస్సులు అందించనున్నారని తెలిపారు. శ్రీవారి అలంకార విశేషాల్లో అంతర్లీనమైన ఆధ్యాత్మిక సందేశం.

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అలంకార సంప్రదాయానికి సంబంధించిన విశేషాలను వివరించారు. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం రామానుజాచార్యుల వారి కాలంలో ఏర్పాటైన సంప్రదాయం ప్రకారం, వారంలోని వివిధ రోజుల్లో స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించే విధానం కొనసాగుతోందని తెలిపారు. ఈ సంప్రదాయాల వెనుక భగవంతుని ఆరాధన, ఆధ్యాత్మిక భావన, భక్తుల విశ్వాసం ఉన్నాయని తెలిపారు. ఆశ్వయుజ మాసం సోమవారం నాడే శ్రీనివాసుడు భూమిపై అడుగుపెట్టారని, అదే ఆశ్వయుజ మాసం సోమవారం నాడు ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పమని , స్వామివారి అనుగ్రహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

వసుధైక కుటుంబ భావన మన ధర్మానికి మూలం:

మన దేశం, మన ధర్మం ప్రపంచానికి ఆదర్శమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరిపై ఎలాంటి భేదభావాలు లేకుండా భగవంతుని అనుగ్రహం ఉండాలని కోరుకోవడం భారతీయ సంస్కృతిలోని గొప్ప లక్షణమని పేర్కొన్నారు. అందరూ బాగుండాలని కోరుకునే వసుధైక కుటుంబ భావన మన ఆశయమని తెలిపారు.

శ్రీరాముడు బోయవాడిని, శబరిని, పక్షి రూపంలో ఉన్న జటాయువును, విభీషణుడిని కరుణించిన విషయాలను ప్రస్తావిస్తూ, భగవంతుని దృష్టిలో భక్తి, మంచి మనసు, ధర్మబద్ధమైన జీవనానికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

పదిమందికి మేలు జరగాలని కోరుకునే వారందరూ మనవారేనని, ఇతరులకు హాని కలగాలని కోరుకునే వారు శత్రువులుగా మారుతారని అన్నారు. కృష్ణుడిని ఆరాధించేవారు మనకు మిత్రులు, ద్వేషించేవారు శత్రువులు అనే భావనను బోధాదేవి చెప్పినట్లు ప్రస్తావిస్తూ, మన మంతా ఇదే ధర్మసూత్రాన్ని అనుసరించాలని సూచించారు.

వేదాలు బోధించిన సన్మార్గాన్ని ప్రోత్సహించే ప్రతి ఒక్కరూ కులాలకు అతీతంగా మనకు మిత్రులేనని తెలిపారు. కులాల ఆధారంగా విడిపోకుండా, మనమందరం ఒకే భగవంతుని సంతానమని, ఒకే భూమాతకు చెందినవారమని గుర్తించాలని అన్నారు. మనందరికీ ఉమ్మడి గుర్తింపుగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఉండాలని ఆకాంక్షించారు.

ధర్మ పరిరక్షణకు ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు:

ప్రజలందరూ ధర్మమార్గాన్ని అనుసరించేలా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రేరణ నిస్తుందని శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి తెలిపారు. ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ధర్మం, మానవత్వం, పరస్పర సహకారం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ప్రజల్లో పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని అన్నారు.

శ్రీరాముడు, శ్రీ వేంకటేశ్వర స్వామి మధ్య విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని పేర్కొన్నారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు.

ప్రతి భక్తుడు ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావాలి:

ఖమ్మంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందించాలని, ప్రతి భక్తుడు ఒక ఇటుక అందించినా ఆలయ నిర్మాణంలో భాగస్వామి అయినట్లేనని అన్నారు. టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నేతృత్వంలో త్వరలోనే సుందరమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆలయం ఖమ్మం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి, భక్తులకు స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసి ప్రజలందరినీ ఆశీర్వదిస్తున్నారని,ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ భాగస్వాములు కావాలనిశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి, ఆలయ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుకు, టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తయి ఈ ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఖమ్మం ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల కృషి కీలకం:

టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ, ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ప్రధాన కారణమని అన్నారు. చిన్నతనంలో విక్రమార్కుడి గురించి చదువుకున్నామని, ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూపంలో అలాంటి వ్యక్తిత్వాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని, రాబోయే ఏడాది కాలంలో ఐదు వేల ఆలయాలను నిర్మించాలనే ప్రణాళిక ఉందని తెలిపారు. అలిపిరి వద్ద రూ. 2,700 కోట్లతో సమగ్ర టౌన్‌షిప్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, రద్దీ సమయాల్లో సుమారు 20 వేల మందికి వసతి కల్పించేలా ఈ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

పశ్చిమ బెంగాల్, అస్సాం, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ తర్వాత ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి అనుమతి లభించిందని, కరీంనగర్‌లోనూ త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని చెప్పారు. టీటీడీ నిబంధనల ప్రకారం స్థానిక ఆలయ నిర్మాణానికి 25 శాతం నిధులను స్థానిక భక్తులు సమకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. ఖమ్మంలో సుమారు రూ.100 కోట్ల విలువైన భూమిని టీటీడీకి కేటాయించినందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాం:

టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శరత్ మాట్లాడుతూ, "వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి" అనే శ్లోకం శ్రీ వేంకటేశ్వర స్వామి మహిమను తెలియజేస్తుందని అన్నారు.

టీటీడీ నమూనాలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఖమ్మంలో నిర్మితం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భూమి పూజ జరగడం మరింత విశేషమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర రాజధానులతో పాటు ముఖ్యమైన పట్టణాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ చర్యలు తీసుకుంటోందని అన్నారు. భక్తుల సహకారంతో ఖమ్మం ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతల వివరాలను మంత్రి వెల్లడించారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు. విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామిపై భక్తి, విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందించి ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ప్రజా ప్రతినిధులు రాయల నాగేశ్వర రావు, విద్యుత్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, దేవాదాయ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఫసల్ బీమా అమలు చేయాల్సిందే'.. రేవంత్ సర్కార్‌కు రాంచందర్ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్ 12:** 2014కు ముందు దేశంలో అనేక కుంభకోణాలు చూశామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక దళారీ వ్యవస్థ లేకుండా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. (సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రోడ్లు, రైల్వే, ఎయిర్ వేస్‌ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణకు 12 ఏళ్లలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని చెప్పారు. 41 రైల్వే స్టేషన్లను ఆధునికీకరించారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నా అని.. ఓట్ డిలీట్ అయిన వాళ్లలో పది మందిని ఎన్నికల కమిషన్ కార్యాలయానికి తీసుకురావాలన్నారు.ఒసామా బిన్ లాడెన్ వారసులు కాంగ్రెస్ పార్టీ నేతలు అంటూ రాంచందర్ రావు విరుచుకుపడ్డారు. దేవుళ్లను ఎగతాళి చేయొద్దని.. హిందువులు ఆగ్రహంతో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. రైతులు చనిపోతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్లారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేసే పిచ్చి తుగ్లక్ పనులకు పోతారా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజలు, రైతుల మీద ఉన్న ప్రేమ ఇదేనా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# బొల్లారం చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు.



**హైదరాబాద్, అక్టోబర్ 12:** భాగ్యనగరం బొల్లారం పరిధిలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఐదేళ్ల చిన్నారి కిడ్నాప్, హత్య కేసును మల్కాజ్‌గిరి పోలీసులు ఛేదించారు. గేటెడ్ కమ్యూనిటీలో పనిచేసే ఓ సెక్యూరిటీ గార్డే ఈ హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియా సమావేశంలో వెల్లడించారు. 'బొల్లారం పరిధిలోని సీడ్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్ ఐదేళ్ల కుమార్తె ఆరేలియా.. అక్టోబర్ 10న సాయంత్రం వేళ కిడ్నాప్‌కు గురైంది. అదే రోజు రాత్రి 7:45 గంటల సమయంలో రూ.20 లక్షలు డిమాండ్ చేస్తూ కిడ్నాపర్.. చిన్నారి తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. ఈ మేరకు చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా.. మల్కాజ్‌గిరి, ఎస్ఓటి, క్రైమ్స్, స్పెషల్ బ్రాంచ్‌లతో కూడిన పది ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం. అయినా ఫలితం లేకపోయింది. సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేశాం. 4 గంటల్లో 130 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాం. ఎక్కడా చిన్నారి ఆచూకీ కనిపించకపోవడంతో.. గేటెడ్ కమ్యూనిటీ అంతా గాలించగా సెల్లార్‌లోని నీటితొట్టెలో చిన్నారి మృతదేహం కనిపించింది. ఈ మేరకు అనుమానం వచ్చి సెక్యూరిటీ గార్డులను విచారణ చేయగా.. అసలు నిజం బయటపడింది.

# వ్యాపారి కిడ్నాప్ కేసులో బిగ్ ట్విస్ట్.. రూ. కోటిన్నర ఇచ్చి విడిపించారా..?




**హైదరాబాద్, అక్టోబరు 12 :** హైదరాబాద్ చిక్కడపల్లి బంగారం వ్యాపారి శ్రీనివాసరావును ఈనెల (అక్టోబరు) 5వ తేదీన కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. రామంతపూర్‌లోని తన బంగారం షాపు నుంచి వ్యాపారిని తీసుకెళ్లారు. అయితే ఈ కేసులో బిగ్ ట్విస్ట్ నెలకొంది. కిడ్నాపర్లు డిమాండ్ చేసిన డబ్బులను ఇచ్చి శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు విడిపించుకున్నట్లుగా పోలీసుల విచారణలో తేలింది. కాగా, కిడ్నాపర్లకు వ్యాపారి కుటుంబ సభ్యులు మొత్తంగా కోటిన్నర రూపాయలు ఇచ్చినట్లుగా సమాచారం. అయితే, కిడ్నాపర్ల చెర నుంచి తనంతట తానే బయటపడినట్లుగా పోలీసులకు శ్రీనివాసరావు అబద్ధం చెప్పినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ కేసు విషయంలో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో వేగం పెంచిన పోలీసులు కిడ్నాపర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీనివాసరావును ఏడుగురు ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారని గుర్తించారు. ఈ ఏడుగురిలో ఆరుగురిని సాంకేతిక ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శ్రీనివాసరావును కిడ్నాప్ చేసి కుటుంబ సభ్యులను కిడ్నాపర్లు తొలుత కోటి రూపాయలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో 6వ తేదీ ఉదయం ఆ నగదుతో కాళీమాత ఆలయం వద్దకు రావాలని కిడ్నాపర్లు సూచించారు. నిందితులను మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టి కీలక విషయాలు వెల్లడించే అవకాశం ఉంది.

# విద్యుత్ కోతలపై రాయపోల్ మండలంలో రైతుల ధర్నా



**రాయపోల్ ::** వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం చేగుంట--గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకునిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగేవిద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక ఎసమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

# మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరలపై పునరాలోచన.. సమీక్షకు తెలంగాణ సర్కార్ నిర్ణయం



**హైదరాబాద్:** విమర్శలతో వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరల పునఃసమీక్షకు నిర్ణయం ప్రస్తుత నెలవారీ ఛార్జీ రూ.8,500గా ఉండటంపై అభ్యంతరాలు సామాన్యులకు అందుబాటులోకి తెస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో అధికారులతో సమావేశమై తుది నిర్ణయం హైదరాబాద్‌లో మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఇటీవల ప్రవేశపెట్టిన 'కామన్ మొబిలిటీ కార్డ్' ధరలపై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంపై ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో, ఛార్జీలను సమీక్షించాలని సర్కార్ నిర్ణయించింది. సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరలను మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 2న ఈ కామన్ కార్డ్‌ను ప్రారంభించారు. అయితే, దీని ధరలు సామాన్యులకు పెనుభారంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన మేరకు ఛార్జీల సమీక్షకు నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం తెలిపారు. త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై, ధరలను తగ్గించే విషయంపై చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, రోజువారీ పాస్ ధర రూ.400, నెలవారీ పాస్ ధర రూ.8,500గా ఉంది. నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.7,000, ఆర్టీసీకి రూ.1,500గా విభజించారు. కార్డు తీసుకునేటప్పుడు రూ.100 రిఫండబుల్ డిపాజిట్ కూడా చెల్లించాలి. అధికారులతో జరగబోయే సమావేశం తర్వాత కొత్త ధరలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే, సమీక్ష ఎప్పటిలోగా పూర్తవుతుంది, కొత్త ధరలు ఏ మేరకు తగ్గుతాయనే దానిపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

## ఏపీ రైతు బజార్లలో తక్కువ ధరకే బియ్యం.. కిలో రూ.49కే బీపీటీ సన్నాలు



**విజయవాడ, అక్టోబర్ 12:** ప్రజలకు తక్కువ ధరకే బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. (సోమవారం) భవానీపురం రైతు బజార్‌లో బియ్యం పంపిణీని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా నిత్యావసర సరకులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం లోతుగా కసరత్తు చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 151 రైతు బజార్లలో బీపీటీ సన్న రకం బియ్యం కేజీ రూ.49 చొప్పున 26 కేజీల బ్యాగ్‌లో ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు ఎక్కువగా కోరుకునే నెల్లూరు కేఎన్ఎం వెరైటీ బియ్యం మార్కెట్లో రూ.85 ఉండగా, కేవలం రూ. 50 కే పౌరసరఫరాల శాఖ ద్వారా ఇస్తున్నామని చెప్పారు. నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అందుబాటులో ఉంచామన్నారు. మార్కెట్లో రూ.50 వరకు ఉన్న గోధుమ పిండిని కేవలం రూ.25 కే వినియోగదారులకు అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.రాబోయే రోజుల్లో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరకే సరఫరా చేస్తామని నాదెండ్ల తెలిపారు. మార్కెట్లో ఉల్లిపాయల నాణ్యతపై వస్తున్న విమర్శలను దృష్టిలో ఉంచుకుని, నాగ్‌పూర్ నుంచి నాణ్యమైన ఉల్లిపాయలను తెప్పించి రూ.35 కేజీ చొప్పున ఈరోజు నుంచి అన్ని రైతుబజార్లలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే లక్ష మెట్రిక్ టన్నుల కందిపప్పును కూడా డీమార్ట్ ధరకంటే 35 శాతం తక్కువ ధరకు పంపిణీ చేయనున్నామని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై గాయత్రీ దేవి దర్శనం - తొలిరోజు లక్ష మంది పైగా భక్తులు



**విజయవాడ:** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గాయత్రిని మించిన మంత్రం లేదు, తల్లిని మించిన దైవం లేదని శాస్త్రాలు చెబుతున్నాయి. గానం చేసిన వారిని కాపాడుతుంది కనుక ఈ మంత్రానికి గాయత్రి అనే పేరు. గాయత్రీదేవి వేదమాత. అన్ని మంత్రాలకు మూలశక్తి. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఉచితంగా అన్ని క్యూలైన్లలో నుంచి భక్తులకు అనుమతి ఇస్తున్నారు. తొలి రోజు అమ్మవారిని లక్షమందికిపైగా భక్తులు దర్శించుకున్నారు. వీవీఐపీల పట్ల అలక్ష్యం : దుర్గనవరాత్రుల ఉత్సవ అధికారి ఆజాదీపై వేటు పడింది. తొలి రోజు దర్శనాల సమయంలో వీవీఐపీల పట్ల అలక్ష్యం చేసినట్లు సీఎంవోకు ఫిర్యాదు అందింది. దీంతో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఆయన స్థానంలో ఉత్సవ అధికారిగా త్రినేదరావును నియమించారు.వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన నేడు గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మను విశాఖ ఎంపీ భరత్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ భరత్ తెలిపారు.లోకకల్యాణం కోసం : సకల మంత్రాలకూ మూలశక్తి, వేదమాత అయిన గాయత్రి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చే రోజున, వేద విద్యను అభ్యసిస్తున్న వటువులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ఒకేసారి పదుల సంఖ్యలో బాలలు తమ గురువులతో కలిసి జగన్మాతను దర్శించుకోవడం ఒక అద్భుతమైన, ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది. వేదమాత సన్నిధిలో వేద బాలలు ముత్యాల హారాలు, దివ్య ఆభరణాలతో ప్రకాశించే గాయత్రి దేవిని దర్శించుకోవడానికి సాంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చారు. కాపాడటం కోసం చిన్న వయసులోనే లౌకిక సుఖాలను పక్కనబెట్టి, గురుకులాల్లో క్రమశిక్షణతో వేదాలను నేర్చుకుంటున్న ఈ బాలల రాకతో ఆలయ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి సన్నిధిలో ఈ బాలలు ఏకస్వరంతో, స్పష్టమైన ఉచ్ఛారణతో వేదాలు పఠించారు.

## విజయవాడ ఉత్సవ్ 2.0 - కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు ఫిదా



**విజయవాడ:** కృష్ణాతీరాన బాణసంచా వెలుగులు వేదికలపై కళాకారుల హోరెత్తించే ప్రదర్శనలు ఎటుచూసినా ఉత్సాహం అడుగడుగునా ఆనం దోత్సాహాలు! ఇలా విజయవాడ నగరం ఉత్స వాల హోరులో మునిగిపోయింది. కృష్ణానది తీరం నుంచి సింగ్‌నగర్ వరకు సంబరాల జోష్ మిన్నంటింది. అంగరంగ వైభవంగా ప్రారం భమైన విజయవాడ ఉత్సవ్-2 నగరవాసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బాణసంచా కాంత ులు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో బెజవాడ పండుగ శోభను సంతరించుకుంది. కళాకారుల ఆటపాటలకు నగరవాసులు ఫిదా అయ్యారు. ఉత్సవాల జోరుతో విజయవాడ ఊగిపోయింది.పున్నమి ఘాట్ వేదికగా : విజయవాడలో కృష్ణా నదీ తీరాన పున్నమి ఘాట్ వేదికగా విజయవాడ ఉత్సవ్ 2.0 అట్టహాసంగా ప్రారంభమైంది. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, కల్చరల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ తేజస్వి సహ పలువురు నగర ప్రముఖులు ఉత్సవ్‌లో భాగమయ్యారు.విజయవాడ ప్రజలే అంబాసిడర్లు : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో విజయవాడ ఉత్సవ్ వేడుకలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరుతున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ వేడుకలకు విజయవాడ ప్రజలే అసలైన బ్రాండ్ అంబాసిడర్లని, స్థానిక కళాకారులు, యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఎంతో అవసరమని చెప్పారు. కృష్ణమ్మ పరవళ్లు, దుర్గమ్మ ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయయని హోంమంత్రి అనిత కొనియాడారు. విజయవాడ ఆతిథ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడమే ఉత్సవ్ ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ ఉత్సవ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను అవార్డుగా భావిస్తున్నామన్నారు. కామ్రేడ్ కళ్యాణ్ చిత్ర బృందం సందడి : పున్నమి ఘాట్ సహా విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో తొలిరోజు నిర్వహించిన కార్యక్రమాలు అదరహో అనిపించాయి. దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఒకదానిని మించి మరొకటి అనేలా సాగిన ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. గీతా మాధురి లైవ్ కా న్సర్ట్ నగర వాసులను ఉర్రూతలూగించింది. మాస్ పాటలతో స్టేడియం దద్దరిల్లింది.నగర వాసుల కేరింతలు : దసరా సెలవులు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన నగర వాసులంతా కుటుంబ సమేతంగా విజయవాడ ఉత్సవాలకు హాజరై ఆద్యంతం ప్రదర్శనలను ఆస్వాదించారు. విజయవాడ ఉత్సవ్ మొదటి సీజన్?కు మించి రెండవ సీజన్ ఉందని ప్రదర్శనలు ఒకదానిని మించి మరొకటి ఉన్నాయంటూ వాసులు కేరింతలు కొట్టారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎంపీ భరత్



**విజయవాడ, అక్టోబరు 12 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దసరా శరనవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. (సోమవారం) తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం ఎంపీ భరత్ (దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎంపీకి అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు.విజయవాడలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడారు. దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతోమంది పేదలకు వైద్యం అందుతోందని వెల్లడించారు. ఇప్పుడు విజయవాడలో ఈ క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించి, పేదలకు వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు. నందమూరి బాలకృష్ణ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎంపీ భరత్ పేర్కొన్నారు.

## వివేకా హత్య కేసు: ఈడీ విచారణకు హాజరైన శివశంకర్ రెడ్డి



**అమరావతి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 5వ నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాల యంలో విచారణకు హాజరయ్యారు. హత్య కేసుతో సంబంధం ఉన్న ఆర్థిక లావాదేవీల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు.వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈ హత్య వెనుక రూ.40 కోట్ల సుపారీ లావాదేవీ జరిగిందని సీబీఐ తన చార్జ్‌షీట్‌లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో హత్యకు సంబంధించిన ఆర్థిక మూలాలపై ఈడీ దృష్టి సారించింది. శివశంకర్ రెడ్డి ఈ కుట్రలో కీలకపాత్ర పోషించారని, నిధులను సమకూర్చుతానని హామీ ఇచ్చారని సీబీఐ ఆరోపణలు చేసింది.ఈ ఆరోపణల నేపథ్యంలోనే శివశంకర్ రెడ్డిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి గత ఆగస్టులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డితో పాటు శివశంకర్ రెడ్డి ఇళ్లలోనూ ఈడీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.కాగా, ఇదే కేసులో విచారణకు హాజరుకావాలని కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి ఈడీ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న ఆయన విచారణకు రానున్నారు.

# ఢిల్లీలో నిరసనల వేళ.. సీజేఐ కీలక ఆదేశాలు



**ఢిల్లీ, అక్టోబర్ 12:** సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు వరకు ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఢిల్లీ నిరసనల వేళ న్యాయవాదుల రాకపోకలకు సంబంధించి సుప్రీంకోర్టు సీజేఐ కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.నిరసనలు, ఆందోళనల పేరుతో న్యాయస్థానాల కార్యకలాపాలకు విఘాతం కలగకూడదని ఢిల్లీ పోలీసులకు సీజేఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భద్రతా ఆంక్షల వల్ల న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఇబ్బందులు పడకుండా రాకపోకలను సుగమం చేయాలన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజ్యాంగ అంశాలపై విచారణల ద్వారానే పరిష్కారం సాధ్యమని, ప్రత్యేక భేటీలు కుదరవని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.సీఈసీ వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్చంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలంటూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమి కొద్దిరోజులుగా నిరసనలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈరోజు సీఈసీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మార్చ్ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ర్యాలీగా వెళ్లనున్నారు. ఈ ర్యాలీలో మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఇండియా కూటమి నేతలు, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు సహా వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ సీఎంలు, నేతలు పాల్గొననున్నారు. యువత, విపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్ పిలుపునిచ్చారు. భారత ప్రజల తరఫున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం సమర్పిస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.మరోసారి మెట్రో సేవలపై ఆంక్షలుమరోవైపు సుప్రీంకోర్టు మార్చ్ ఆందోళన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మరోసారి ఢిల్లీలో మెట్రో సేవలపై ఆంక్షలు విధించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆరు మెట్రో స్టేషన్ల గేట్లు మూసి వేస్తున్నట్లు డీఎమ్ఆర్‌సీ ప్రకటించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పటేల్ చౌక్, జన్‌పథ్, రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, బరాఖంబా స్టేషన్ల గేట్లను ఈరోజు మూసివేయనున్నారు.

# విజయవాడలో రెండు రోజులపాటు పర్యటించనున్న రాష్ట్రపతి.



**అమరావతి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్టోబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మను ఆమె దర్శించుకోనున్నారు. అలాగే, పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టడంతో పాటు పటిష్ట భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.అక్టోబర్ 14న కనకదుర్గమ్మ దర్శనం..రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్టోబర్ 14న సాయంత్రం 6:25 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ఆమె విజయవాడలోని ఇంద్రకీలాద్రికి వెళ్లి రాత్రి 7:20 గంటలకు శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకోనున్నారు. ఈ మేరకు ఆలయ పరిసరాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.15న సరస్ మేళాకు ముఖ్య అతిథిగా..అక్టోబర్ 15న విజయవాడలోని పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాలో రాష్ట్రపతి పాల్గొంటారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, లఖ్‌పతి దీదీలతో నిర్వహించే విందు కార్యక్రమానికి హాజరవుతారు. మహిళా సాధికారత, స్వయం ఉపాధి, గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమం వేదిక కానుంది. రెండు రోజుల విజయవాడ పర్యటనను ముగించుకున్న అనంతరం ద్రౌపది ముర్ము అక్టోబర్ 15న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారు.సీఎస్ సమీక్ష..కాగా, రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ప్రోటోకాల్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. సూచించారు. భద్రత, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, వేదికల వద్ద ఏర్పాట్లు, అధికారుల విధుల వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

## జగన్ కేసులపై సోమిరెడ్డి కీలక వ్యాఖ్యలు.. రోజంతా విచారణకు డిమాండ్



**అమరావతి:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నమోదైన కేసుల్లో కేవలం రోజువారీ విచారణ మాత్రమే కాకుండా, రోజంతా విచారణ జరగాలని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని ఆయన పూర్తిగా సమర్థించారు.ఈడీ పిటిషన్ వేయడం 100 శాతం సరైన చర్య అని, ఇది ఎప్పుడో జరగాల్సిందని సోమిరెడ్డి అన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద అవినీతి కేసు అని ఆయన అభివర్ణించారు. 2011లో సీబీఐ కేసులు నమోదు చేసి 15 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు విచారణ ప్రారంభం కాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రూ.43 వేల కోట్లకు పైగా అక్రమాస్తులు కూడగట్టారని సోమిరెడ్డి ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుపై నమోదైన కేసులు మూడేళ్లలోనే పూర్తయితే, జగన్ మాత్రం పదేళ్లుగా విచారణ నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. డిశ్చార్జి పిటిషన్ల పేరుతో కేసుల విచారణను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఈడీ హైకోర్టును ఆశ్రయిస్తే, జగన్ పత్రిక గొంతు చించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.